తూర్పుగోదావరిలో పోలింగ్ ప్రశాంతం

- వేసవిని దృష్టిలో ఉంచుకొని పోలింగ్ కేంద్రాల్లో త్రాగునీరు, షామియానాల ఏర్పాటు చేశాం..
- కుటుంబ సభ్యులతో ఓటుహక్కు వినియోగించుకున్నాం : కలెక్టర్ మాధవీలత

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం రూరల్ : సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఈ రోజు తూర్పుగోదావరి జిల్లాలో రాజమండ్రి పార్లమెంట్ నియోజకవర్గంలోని మొత్తం 1577 పోలింగ్ కేంద్రాల్లో 16,23,149 మంది ఓటర్లు తమ అమూల్య మైన ఓటు హక్కును వినియోగించు కున్నారని జిల్లా కలెక్టరు, జిల్లా ఎన్నికల అధికారి డా. కె.మాధవీలత పేర్కొన్నారు. సోమవారం ఉదయం కలెక్టరు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని కలెక్టరు పర్యవేక్షించారు. అనంతరం స్థానిక కంబాల పేట చున్నీ లాల్ జాజు రోటరీ మునిసిపల్ కార్పొరేషన్ హై స్కూల్‌లో తన కుటుంబ సభ్యులతో కలిసి కలెక్టర్ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టరు, జిల్లా ఎన్నికల అధికారి డా.మాధవీలత మాట్లాడుతూ జిల్లాలోని 1577 పోలింగ్ కేంద్రాల్లో ఈ ఉదయం 5.30 గంటలకు పోలింగ్ సిబ్బంది మాక్ పోల్ నిర్వహించారన్నారు. ఉదయం 7 గంటల నుంచి రెగ్యులర్ పోలింగ్ మొదలు పెట్టడం జరిగిందన్నారు. పోలింగ్ ఏజెంట్లను కూడా అన్ని రాజకీయ పార్టీలు ఏర్పాటు చేసుకున్నా రన్నారు. జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో నూరు శాతం వెబ్ క్యాస్టింగ్ కొరకు కెమెరాలను పోలింగ్ కేంద్రాలు లోపల బయట కూడా ఏర్పాటు చేశామన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాలను కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్‌కు అనుసందానం చేశామని ఆమె పేర్కొన్నారు. ఉదయం 5 గంటల నుంచి కంట్రోల్ రూమ్ నుంచి పోలింగ్ కేంద్రాలను పర్యవేక్షణా చేస్తున్నామని, జిల్లా ఎస్పీ, ఇతర ఇబ్బంది సమన్వయంతో పోలింగ్ సజావుగా, పారదర్శకంగా జరిగేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇప్పటి వరకు జిల్లాలో ఎక్కడా ఎటువంటి సంఘటనలు జరగలేదని సజావుగా పోలింగ్ ప్రక్రియ జరుగుతున్నట్లు తెలిపారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని ప్రతి పోలింగ్ స్టేషన్‌లో త్రాగునీరు, నీడ కొరకు షామియానాలు ఏర్పాటు చేశామని తెలిపారు. ఓటర్లు పెద్ద ఎత్తున తమ ఓటు హక్కును వినియోగించు కుంటున్నారని కలెక్టరు తెలిపారు. ఈసారి ఓటింగు శాతం గణనీయంగా పెరిగే అవకాశం ఉందని తెలిపారు.

కృష్ణవరంలో ఇరువర్గాల ఘర్షణ

కార్యకర్తలకు గాయాలు

విశాలాంధ్ర - జగ్గంపేట, కిర్లంపూడి : కిర్లంపూడి మండలం కృష్ణవరం మినహా మిగిలినచోట్ల సోమవారం పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. పాత కృష్ణవరం పోలింగ్ బూత్ వద్ద టిడిపి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల మధ్య ఘర్షణ చోటు చేసుకోవడంతో రెండు వర్గాల వారికి గాయాలయ్యాయి. పోలింగ్ బూత్ సమీపంలో ఎదురెదురుగా రెండు పార్టీల కార్యకర్తలు టెంట్లు వేసుకుని ఓటరు స్లిపులు అందిస్తున్న క్రమంలో ఘర్షణ చోటుచేసుకుంది. కుర్చీలు విరిగేలా, టెంట్లు చిరిగేలా ఒకరినొకరు నెట్టుకున్నారు. ఒకరిపై మరొకరు రాళ్ళతోనూ, కర్రలతోను దాడి చేసుకోవడంతో వైసీపీకి చెందిన ఇద్దరి తలలకు గాయాలయ్యాయి. టిడిపికి చెందిన ఒకరికి కనురెప్పపైన, మరొ కరికి చాతి పైన గాయాలయ్యాయి. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు రెండు వర్గాల వారిని చెదరగొట్టారు. ఆ పోలింగ్ బూత్ వద్ద పోలీసు బలగాలు భారీగా మోహరించారు.

ఓటు హక్కును వినియోగించుకున్న నేతలు : కిర్లంపూడి మండలం వీరవరంలో మాజీ మంత్రి, వైసిపి అభ్యర్థి తోట నరసింహం కుటుంబ సభ్యులు, కిర్లంపూడిలో ముద్రగడ పద్మనాభం కుటుంబ సభ్యులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. రామచంద్రపురం గ్రామంలో జనసేన పార్టీ జగ్గంపేట నియోజకవర్గ ఇంచార్జి తుమ్మలపల్లి రమేష్, బూరుగుపూడి గ్రామంలో స్వతంత్ర అభ్యర్థి పాఠంశెట్టి సూర్యచంద్ర ఓటు హక్కును వినియోగించుకున్నారు.

జగ్గంపేటలో ఓటు హక్కు వినియోగించుకున్న నేతలు

విశాలాంధ్ర - జగ్గంపేట : మండలంలోని ఇర్రిపాకలో ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు, టిడిపి అభ్యర్థి జ్యోతుల నెహ్రూ, బలభద్ర పురంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మారోతి శివ గణేష్ ఓటు హక్కును వినియోగించుకున్నారు. బీఎస్పీ అభ్యర్థి జుత్తుక నాగేశ్వరరావు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీవత్సవాయి వరాలబాబు, గుర్రం పాలెంలో బిజెపి నియోజకవర్గ ఇంచార్జి దాట్ల కృష్ణవర్మ, జగ్గంపేటలో జెడ్పీటీసీ ఒమ్మి బిందు మాధవి, వైసిపి సీనియర్ నాయకులు ఒమ్మి రఘురామ్ ఓట్లు వేశారు.

కుటుంబ సభ్యులతో ఓటేసిన అభ్యర్థులు

విశాలాంధ్ర - అనపర్తి : స్థానిక జిల్లా పరిషత్ బాలిక ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రంలో వైసిపి అభ్యర్థి ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి, ఆదిలక్ష్మి దంపతులు, రామవరంలో కూటమి అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మహాలక్ష్మి దంపతులు వారి కుటుంబ సభ్యులు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు.

ఓటు హక్కు వినియోగించుకున్న మద్దిపాటి

విశాలాంధ్ర - నల్లజర్ల : గోపాలపురం నియోజకవర్గం జనసేన, బీజేపీ బలపరిచిన టీడీపీ అభ్యర్థి మద్దిపాటి వెంక టరాజు తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. , ఆయనతోపాటు పోతవరం టీడీపీ మాజీ సర్పంచ్ రతీష్, కార్యకర్తలు, నాయకులు ఆయన వెంట ఉన్నారు , తన ఓటు హక్కు తాను వినియోగించుకున్నందున సంతోషం వ్యక్తపరిచారు, ఓటు వినియోగించుకొని నేను కూడా చిరాకు గుర్తు వెయించుకున్నానని తను అతని చూపుడు వేలును చూపిస్తున్నారు. సహకరించిన కార్యకర్తలకు, అభిమానులకు, నాయకులకు అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు

సామర్లకోటలో పోటెత్తిన ఓటర్లు

విశాలాంధ్ర - సామర్లకోట : పెద్దాపురం నియోజకవర్గంలోని సామర్లకోట పట్టణము, మండలము, పెద్దాపురం పట్టణము మరియు మండలంలో గల పోలింగ్ స్టేషన్లో ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఓటర్లు ఉదయం ఏడు గంటల నుండి పోలింగ్ స్టేషన్లో వద్ద పోటెత్తారు. ఎండను సైతం లెక్కచేయకుండా ఎండలోనే నిలుచున్నారు. రాత్రి 8 అయిన ఇదే పరిస్థితి పట్టణంలో కొనసాగుతుంది. ఓటింగును వేగవంతం చేసేందుకు చర్యలు చేపట్టాలని ఎన్నికల అధికారులను పలువురు ఓటర్లు డిమాండ్ చేశారు. పోలీస్ అధికారులు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఫ్లేయింగ్ స్కార్డులు తదితర వాటితో ఎప్పటికప్పుడు నియోజకవర్గం మొత్తం పర్యటిస్తూ పోలింగ్ స్టేషన్ వద్ద గుంపులుగా ఉన్న ఆయా పార్టీ నాయకులను చెల్లాచెదురు చేశారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రచారం నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సామర్లకోట పట్నం ఎన్నికల అధికారి మున్సిపల్ కమిషనర్ జాస్తి రామారావు పట్టణంలోని పోలింగ్ బూతులను పరిశీలించి పిఓలుకు పలు సూచనలు చేశారు ఓటింగ్ సరళి వేగవంతం చేయాలని పీఓలకు సూచించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టారు. పెద్దాపురం ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీ చేస్తున్న నిమ్మకాయల చినరాజప్ప దవులూరి దొరబాబులు పలు పోలింగ్ స్టేషన్లో ఓటింగ్ సరళని పరిశీలించి ఓటింగ్ సరళి సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆయా పార్టీ నాయకులకు కార్యకర్తలకు వారు సూచనలు చేశారు.

మండలంలో పోలింగ్ ప్రశాంతం

విశాలాంధ్ర - అంబాజీపేట : మండలంలో సార్వత్రిక ఎన్నికలు సోమవారం ప్రశాంతంగా ముగిశాయి. మండల పరిధిలోని 54 పోలింగ్ కేంద్రాలలో పటిష్టమైన ఏర్పాట్ల మధ్య పోలింగ్ జరిగింది. మండలలోని 16 గ్రామాల్లో 49 వేల 424 మొత్తం ఓటర్లు ఉండగా సాయంత్రం 5 గంటలకు 70 శాతం పోలింగ్ జరిగింది. మాచవరం పంచాయతీ పరిధిలోని మెట్ల కాలనీ, నాగమల్లి చెట్టు ప్రైమరీ స్కూల్ వద్ద, ఇసుకపూడి జిల్లా పరిషత్ హై స్కూల్ వద్ద ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలలో వైఎస్ఆర్సి, తెలుగుదేశం, జనసేన కూటమి కార్యకర్తల మధ్య కొంత ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పీ గన్నవరం సీఐ ప్రశాంత్ కుమార్ ఆధ్వర్యంలో ఎస్సై కే చిరంజీవి ఆందోళనకారులు హెచ్చరించి అక్కడినుంచి పంపించేశారు. అమలాపురం పార్లమెంటరీ నియోజక వర్గం కాంగ్రెస్ అభ్యర్థి జంగా గౌతమ్ అంబాజీపేట జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్లో తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఎన్నడూలేని విధంగా మండలంలోని కొన్ని బూత్‌లలో పోలింగ్ శాతం పెరి గింది. వృద్ధులు సైతం తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి ఆసక్తి చూపారు.

జన జాతరలా ఓట్ల పండుగ

- ఎండను సైతం లెక్కచేయని వైనం
- అరకొర ఏర్పాట్లతో ఓటర్లు ఇబ్బందులు

విశాలాంధ్ర - సీతానగరం: జన జాతరలా ఓట్ల పం డుగ. మండల వ్యాప్తంగా 21 గ్రామ పంచాయితీ పరి ధిలో 61 పోలింగ్ కేంద్రా ల్లో సోమవారం సార్వత్రిక ఎన్నికలు సీసీ కెమెరాల పర్యవేక్షణలో పోలింగ్ నిర్వహించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఉదయం 7 గంటల నుండి క్యూలైన్లో ఓటర్లు బారులు తీరారు. కానీ కొన్ని పోలింగ్ కేంద్రాల్లో ఈవిఎం మిషన్లు మొరాయిం చడంతో పోలింగ్ ఆలస్యంగా ప్రారంభం అయ్యింది. అలాగే కొన్ని పోలింగ్ కేంద్రాల్లో ప్రారంభం అయ్యాక మొరాయించడంతో ఓటర్లు అసహనం వ్యక్తం చేశారు. దీనికి తోడు ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో పోలింగ్ కేంద్రాల వద్ద వేసిన టెంట్ లు అరకొర గా వున్నాయి.టెంట్‌లు దాటి ఎండలో జనం ఓటు కోసం వేచి ఉండటంతో ప్రత్యేకంగా యువత, మహి ళలు గంటల తరబడి నిల్చొని ఓటేస్తున్నారు. ఇలా చేయడం వల్ల కొంత మంది ఓటర్లు కళ్ళు తిరిగి పడిపోయారు. దీనితో అక్కడే ఉన్న వైద్య సిబ్బంది సకాలంలో స్పందించి వైద్య సేవలు అందించారు. దీనిలో భాగంగా మాజీ టీడీపీ ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్ సీతానగరం గ్రామంలో గల పోలింగ్ కేంద్రంలో తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఏది ఏమైనా ఓటర్లులో చైతన్యం కలగడంతో పెద్ద ఎత్తున ఓటర్లు తమ ఓట్లను సద్వినియోగం చేసుకున్నారు.

పల్లం గ్రామంలో కొట్లాట : ముగ్గురికి గాయాలు

బలుసుతిప్ప, కుండలేశ్వరం గ్రామాలలో స్వల్ప ఉద్రిక్తతలు

విశాలాంధ్ర - కాట్రేనికోన : సార్వత్రిక ఎన్నికలు సందర్భంగా కాట్రేనికోన మండలం తీరప్రాంత మత్స్యకార గ్రామమైన పల్లంలో అల్లర్లు చెలరేగాయి. వైసీపీ, తెలుగుదేశం పార్టీ వర్గీయుల మధ్య జరిగిన ఘర్షణలో ముగ్గురు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికుల కథనం ప్రకారం తెలుగుదేశం పార్టీకి చెందిన వర్గం వారు తమ ఇంటి దగ్గర ఉండగా వైసిపి వర్గీయులు కవ్వింపు చర్యలకు పాల్పడ్డారు. దీనితో ఇరువర్గాలు ఇటుక రాళ్లతో దాడులకు తెగబడడంతో మల్లాడి చిన ధర్మారావు, మల్లాడి నరసింహ, మల్లాడి సతీష్‌లకు తీవ్రమైన గాయాలయ్యాయి. దీనితో పాటు గా పలు ఇంటి అద్దాలు ధ్వంసం అయ్యాయి. గాయపడిన వారిని పోలీ సులు ముమ్మిడివరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడినుండి మెరుగైన వైద్యం కొరకు వారిని కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిం చారు. గ్రామంలో మరలా అల్లర్లు చెలరేగకుండా అమలాపురం డిఎస్పి ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. అలాగే మరో మత్స్యకార గ్రామమైన బలుసుతిప్పలో వైసిపి, తెలుగుదేశం పార్టీ వర్గాల మధ్య కవ్వింపు చర్యలు జరగడంతో స్వల్ప ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఇరుపార్టీల నాయకులు గ్రామంలోకి వచ్చి వెళ్లిన తరువాత కార్యకర్తలు ఘర్షణకు దిగారు. మరో గ్రామం కుండలేశ్వరంలో కూడా వైసిపి, తెలుగుదేశం కార్యకర్తల మధ్య వాగ్వివాదం జరిగి తోపులాట జరిగింది. ఈ ఘటనలో వైయస్సార్ పార్టీ కార్యకర్తలుకోలా సత్యనారాయణ, నాగేశ్వరావుకు స్వల్ప గాయాలవడంతో ఆసుపత్రిలో చికిత్స చేయించుకుని అనంతరం కాట్రేనికోన పోలీసులకు పిర్యాదుచేసారు. అలాగే ముమ్మిడివరం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాలెపు ధర్మారావు కారు అద్దంను కాట్రేనికోనలో ఆదివారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. దీనిపై ధర్మారావు సోమవారం మధ్యాహ్నం కాట్రేనికోన పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. తనపై ప్రత్యర్థి వర్గ వారు కక్షతో కారును ధ్వంసం చేసినట్లు ఆయన తెలిపారు. కాట్రేనికోన మండలంలో సోమవారం సాయంత్రానికి 80 శాతం పోలింగ్ దాటింది. మండలంలో స్వల్ప సంఘటనలు మినహా

యు కొత్తపల్లి మండలంలో పోలింగ్ ప్రశాతం

విశాలాంధ్ర - యు కొత్తపల్లి : యు కొత్తపల్లి మండలంలో ప్రశాంతంగా ఓట్లు ప్రక్రియ జరిగింది. సోమవారం అసెంబ్లీ, పార్లమెంటు ఎన్ని కల్లో భాగంగా కొన్ని గ్రామాలు తప్ప అన్ని గ్రామాలలో ఓటర్లు ఓట్లు వినియోగించుకున్నారు. నాగులపల్లి,ఉప్పాడ మినహా అన్ని గ్రామాలలో ప్రశాంతమైన వాతావర ణంలో ఓటర్లు వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు. నాగులపల్లిలో వైకాపా రాష్ట్ర నాయకులు వడిశెట్టి నారాయణరెడ్డి, టిడిపి, జనసేన నాయ కులు మధ్య కొద్దిపాటి వాగ్వాద్గానం చోటుచేసుకుంది. అలాగే ఉప్పాడ జిల్లా పరిషత్ హై స్కూల్‌లో మాజీ ఎమ్మెల్యే ఎస్‌విఎస్ఎన్ వర్మ రావడంతో వైకాపా, టిడిపి నాయకులు మధ్య చిన్నపాటి గొడవలు చోటు చేసుకు న్నాయి. మండలంలో ప్రశాంతమైన ఓటింగ్ అధికారులు నిర్వహించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రతి పోలింగ్ సెంటర్లో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఓటర్లకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేశారు. ప్రతి బూతులో కొత్తపల్లి ఎస్సై స్వామి నాయుడు పర్యవే క్షించి చర్యలు తీసుకున్నారు. ఓటు వేసేందుకు ప్రతి ఒక్కరు ఆసక్తి చూపడంతో ఎండలు సైతం లెక్కచేయకుండా ఓటు వేసేందుకు లైన్‌లో ఓటర్లు క్యూలు కట్టారు. ఎన్నడు లేని విధంగా ఈసారి ఎన్నికలకు ఓటింగ్ శాతం పెరిగిందని అధికారులు తెలుపుతున్నారు. తీర ప్రాంత గ్రామాల్లో అయితే వేకువ జాము నుండి ఓటింగ్ వేసేందుకు అధిక స్థాయిలో మత్స్యకారులు క్యూ కట్టారు.

ఓటు హక్కు వినియోగించుకున్న బసవ ప్రభాకర్ రావు, సూర్యభాస్కర్ అమ్మ దంపతులు

విశాలాంధ్ర - కాకినాడ : కోనసీమ ఉప్పలగుప్తం మండలం చినగా డవిల్లి గ్రామంలో స్వతంత్ర సమరయోధులు గాంధీయ వాది స్వర్గీయ బసవ అప్పారావు ఆది నారాయణమ్మ దంపతుల ఎనిమిదవ సంతానమైన ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగి కాపు రత్న, స్టేట్ బెస్ట్ సిటిజెన్ అవార్డు గ్రహీత అయిన లయన్స్ క్లబ్ స్మార్ట్ సిటీ మాజీ అధ్యక్షులు బసవ ప్రభాకర్ రావు, సూర్య భాస్కర్ అమ్మ దంపతులు 84 సంవత్సరాలు అయినా తమ ఓటు ఉపయోగించు కున్నారు. 1962 సంవత్సరాల నుండి ఇప్పటివరకు అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికలలో గర్వంగా నేటి వరకు తమ ఓటు వినియోగించుకున్నారు. అలాగే అమూల్యమైన ఓటును ప్రజలందరూ ఉపయోగించుకోవాలని ఆయన కోరారు.

హోం ఓటింగ్ ఉందా... తెలీదే?

- ఓటు వేసేందుకు వచ్చిన ముసలవ్వలు

విశాలాంధ్ర - రాజానగరం : రాజానగరం నియోజకవర్గంలో సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు నడవలేని స్థితిలో సైతం కురువృద్ధులైన ముసలవ్వలు, వికలాంగులు పోలింగ్ కేంద్రాలకు వచ్చి తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. మండలం లోని నరేంద్రపురం గ్రామంలోని (175,176, 177) పోలింగ్ కేంద్రాల వద్దకు ఓటు వేసేందుకు వికలాంగులు, వృద్ధులను వీల్ చైర్ పై ఎన్నికల సిబ్బంది తీసుకు వెళ్లి ఓటు వేయించారు. ఈ సందర్భంగా నరేంద్రపురం గ్రామానికి చెందిన 93 ఏళ్ల ప్రగడ పార్వతి విశాలాంధ్రతో మాట్లాడుతూ తాను ఇప్పటికీ 15 ఎన్నికలు తెలుసని అన్నారు. నాటి వడ్డీ ముత్యలరావు నుండి నేటి ప్రస్తుత ఎన్నికలు వరుకు చూశానని, ప్రతి ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకున్నానని చెప్పారు. అదే గ్రామానికి సంబంధించి నడవలేని స్థితిలో ఓటు వేసేందుకు (175)పోలింగ్ కేంద్రానికి నక్క వెంకాయమ్మ అనే మహిళా కుటుంబ సభ్యుల సహాయంతో వచ్చారు. హెూం ఓటింగ్ తమకు తెలియదని చెప్పారు. అదే గ్రామంలోని దొడ్డ పద్మావతి అనే 67 ఏళ్ల వృద్ధురాలు తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. సూర్యారావుపేట ఓటు హక్కును వినియోగించుకునేందుకు వచ్చిన వృద్దురాలు మాట్లాడుతూ హెూం ఓటింగ్ ప్రక్రియ ఉందనే విషయం తమకు తెలియదని, బిఎల్వోలు సైతం తమకు చెప్పలేదని ఆరోపించారు. మండుటెండలో అనేక కష్టాలు పడుతూ ఓటును వేసేందుకు వచ్చామన్నారు. కనీసం వాహన సదుపా యాలు కల్పించక పోవడంతో అనేక ఇబ్బందులు పడ్డామని తెలిపారు.

ఓటు హక్కు వినియోగించుకున్న ప్రజా ప్రతినిధులు

విశాలాంధ్ర - ఏలేశ్వరం : మండలంలోని లింగంపర్తి గ్రామంలో మాజీ ఎమ్మెల్యే, ప్రత్తి పాడు నియోజక వర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వరుపుల సుబ్బారావు తన ఓటు హక్కును కుటుంబ సమేతంగా వెళ్లి విని యోగించుకున్నారు. ఈ సందర్భంగా వరు పుల సుబ్బారావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఓటు హక్కు రాజ్యాంగం కల్పించిన మన ఆయుధమని, ఓటు హక్కును వినియోగించుకోవడం మనందరి బాధ్యతని ఆయన అన్నారు. ప్రతిపాడు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ వరుపుల తమ్మయ్య బాబు తన స్వగ్రామం లింగంపర్తిలో ఓటుహక్కును వినియోగిం చుకున్నారు.

విశాలాంధ్ర గోదావరి జిల్లా

కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ

చెదురుమదురు ఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతం

విశాలాంధ్ర - అమలాపురం : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వ్యాప్తంగా ప్రశాంత వాతావరణంలో సజావుగా పోలింగ్ ప్రక్రియ కొనసాగుతున్నట్లు జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి హిమాన్షు శుక్లా వెల్లడించారు. ఏడు అసెంబ్లీ నియోజ కవర్గాల పరిధిలోని పోలింగ్ కేంద్రాలలో ఉదయం ఏడు గంటల నుండి 9 గంటల వరకు 9.44 శాతం, 9 గంటల నుండి 11 గంటల వరకు 26.39 శాతం ఓట్లు పోలైనట్లు జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. స్థానిక ఈదరపల్లి మండల ప్రజా పరిషత్ పాఠశాల నందు 87వ నెంబరు పోలింగ్ కేంద్రం నందు జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి హిమాన్షు శుక్లా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. స్థానిక కలెక్టరేట్ లోని కమాండ్ కంట్రోల్ రూమ్‌లో జిల్లా వ్యాప్తంగా జరుగు తున్న పోలింగ్ సరళిని ఆయన జిల్లా ఎస్పీ ఎస్ శ్రీధర్ వెబ్ కాస్టింగ్ ద్వారా వీక్షించి పర్యవేక్షించారు. స్థానిక మండల పరిధిలోని వేమవరం గ్రామంలోని పోలింగ్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఎన్నికల అధికారి హిమాన్షు శుక్లా జిల్లా ఎస్పీ ఎస్ శ్రీధర్లు సందర్శించి పోలింగ్ సరళి విధానాన్ని క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించారు. ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్న ఓటర్లుతో మాట్లాడి పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకోవడంలో ఏమైనా సమస్యలు ఉన్నాయని ఆరా తీశారు. అందరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్ద ఓటు హక్కును సద్విని యోగం చేసుకు నేందుకు ఉదయం నుంచే ఓటర్లు బారులు తీరారని ఆయన తెలిపారు. అమలాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పోలింగ్ బూత్ నెంబర్ 45, 46, నల్ల వంతెన సమీపం లోని రోడ్డు రవాణా అధికారి కార్యాలయంలోని 66 పోలింగ్ కేంద్రం మరియు 67 వ పోలింగ్ కేంద్రం, జనుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, 17, 18 పోలింగ్ కేంద్రాల వద్ద జను పల్లి గ్రామ సచివాలయం వద్ద 19, 24, 25 నెంబరు పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగిం చుకునేందుకు బారులు తీరారన్నారు. ప్రతి ఒక్కరూ ఉత్సాహంతో తమ ఓటు హక్కును వినియోగించుకుంటూ ప్రజా స్వామ్య పండగలో భాగస్వామ్యులవుతున్నారని ఆయన తెలిపారు. పలువురు ప్రముఖ రాజకీయ నాయకులు అభ్యర్థులు సతీసమేతంగా కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్నారు.

తాళ్లరేవు మండలంలో వైసీపీ, ఉమ్మడి పార్టీల కార్యకర్తలు మధ్య ఘర్షణలు

విశాలాంధ్ర - తాళ్ళరేవు : కాకినాడ జిల్లా తాళ్ళరేవు మండలం ముమ్మిడివరం నియోజకవర్గం పరిధిలో పోలేకుర్రు..గ్రామ పంచాయితీ పరిధిలోగల తోటపేట వైఎస్ఆర్సిపి, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు రాళ్లతో కొట్లాటలు జరిగాయి. ఈ గొడవలలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు రెండు పార్టీలు గొడవలలో జగడం గణేష్‌కి తీవ్రంగా గాయాలయ్యాయి. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు వివరాలు ప్రకారం గొడవ జరుగుతున్న వారిని విడదీయడానికి ప్రయత్నించినప్పటికీ రాళ్లతో కొట్టుకున్నారు. వైసిపి పార్టీ కార్యకర్తలు దొంగ ఓటులు ప్రోత్సహిస్తున్నారని ప్రశ్నించిన టిడిపి కార్యకర్తలపై దాడులు చేశారు. కనీసం భద్రత లేకుండా ఒకే లేడి హెూంగార్డుతో విధులు నిర్వహించడం ఎంతవరకు సమంజసం అని ఓటర్లు నివాసిత ప్రజలు ఎన్నికల ప్రదేశంలో ఆ సమయంలో ఒకే లేడీ హెూంగార్డు అక్కడ ఉపయోగమేమిటి కనీసం భద్రత సమకూర్చవలసిన అదికారులు పి మల్లవరంలో గొడవలు జరగడంతో ఇక్కడ ఉన్న ఎస్కార్ట్‌తో సహా అచ్చుటకు వెళ్లి పోవడంతో పోలీసు బందోబస్తు సరిగా లేకపోవడంతో రెండు గంటల సమయంలో గొడవలు, కలహాలు ఏర్పడం జరిగింది. అదే సమయంలో ఎస్కార్ట్ లేకపోవడం వలన తీవ్రమైన గొడవలు చోటుచేసుకున్నాయి. ఇలాంటి పరిణామాలు పరిసర ప్రాంతంలో పోలింగ్ బూతులో జరగలేదు అని టిడిపి కార్యకర్తలు వాపోయారు. తోటపేట పోలేకుర్రు వైయస్సార్ పార్టీ నాయకులు టిడిపి పార్టీ నాయకులను అతి దారుణంగా గాయపరిచారు. సరియైన బందోబస్తు నిర్వహించలేకపోయిన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కోరారు. ప్రజలు. దీనిపైన అధికారులు సమగ్రహ విచారణ చేపట్టాలని పోలేకుర్రు తోటపేట గ్రామ ప్రజలు అధికారులను కోరారు.

రాజానగరంలో ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు

- రాజానగరం,దివాన్ చెరువు పోలింగ్ కేంద్రాల్లో సల్ప ఉద్రిక్తత
- గులాబీలు పంచిన ఎన్నికల సిబ్బంది
- జోరుగా సాగిన బెట్టింగులు
- బారులు తీరిన ఓటర్లు



విశాలాంధ్ర - రాజానగరం : రాజానగరం నియోజకవర్గం లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో అక్కడక్కడ చిన్నపాటి వివాదాలు మినహా ఓటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిశాయి. తెలంగాణ, కర్ణాటక, తమిళ నాడు, మహారాష్ట్ర,తదితర రాష్ట్రాల్లో ఉద్యోగాలు చేస్తున్న యువత తమ ఓటు వేసేందుకు అనేక ప్రయాసలు పడి స్వగ్రామాలకు ముందుగానే చేరుకున్నారు. ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు సోమవారం ఉదయం నుంచే పోలింగ్ కేంద్రాలవద్ద బారులు తీరారు. మాక్ పోలింగ్ దాదాపు అన్ని కేంద్రాల్లో సమయానికే ఆయా పార్టీ ఏజెంట్లు సమక్షంలో నిర్వహించారు. ఓటర్లు తమకు నచ్చిన అభ్యర్థుల గుర్తులకు తమ ఓటును వేసిన అనంతరం ఎన్నికల ఈవిఎం బ్యాలెట్ నుండి విలువడే బిప్ శబ్దం ఆలస్యంగా విలువడంతో దాదాపు అన్ని కేంద్రాలు వద్ద పోలింగ్ శైలి సమయం పట్టింది.దీంతో కొంతమంది ఓటర్లు మళ్ళీ వస్తమంటూ ఇళ్లకు వెనుతిరగిన పరిస్థితి నెలకొంది. మండలంలోని రాజానగరం ఎంపిపి-2 పోలింగ్ కేంద్రం వద్ద వైసిపికి చెందిన పోలింగ్ ఏజెంట్లు తమ గుర్తుకి ఓటు వేయాలం టూ ఓట్లర్లుకి చెబుతున్నారు అంటు ఎన్డీఏ కూటమి పార్టీకి చెందిన నేతలు ఘర్షణకు దిగడంతో రాజానగరం సిఐ కాశీ విశ్వనాథ్ ఇరుపార్టీల నాయకులను పోలింగ్ కేంద్రానికి వంద మీటర్ల అవతలకు చెదర కొట్టారు. దివాన్ చెరువు, కలవచర్ల,వెలుగుబంధ తదితర గ్రామాల్లో చిన్నపాటి ఘర్షణలు చోటు చేసుకున్నాయి. రాజానగరం హైస్కూల్ ప్రాంగణంలో కేవలం ఒక పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడంతో పాటు చిన్న చిన్న పాఠశాలల్లో రెండు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం పట్ల ఓటర్లు పెదవి విరిచారు. అలాగే ఎన్నికల అధికారులు ఓటర్లు కోసం కల్పించే సదుపాయాలు కల్పించడంలో విఫలమయ్యారనీ మండిపడ్డారు. లాలచెరువు పరిధి లోని హౌసింగ్ బోర్డులో ఏర్పాటు చేసిన మహిళ మోడల్ పోలింగ్ కేంద్రమైన(145) వద్దకు వచ్చే మహిళ ఓటర్లుకి నేరుగా ఎన్నికల అధికారులు గులాబి పువ్వులు పంచి పెట్టారని ఆరోపణలు వెల్లువెత్తాయి.దీంతో కాంగ్రెస్ పార్టీకి చెందిన అభ్యర్థి వారిని ప్రశ్నించగా గులాబీల పంపిణీ విరమించినట్లు సమాచారం. అలాగే రాజానగరం నియోజకవర్గం వ్యాప్తంగా జరిగిన ఎన్నికల్లో సాయింత్రం ఐదు గంటల వరకు 68.71 శతాం మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఆరు గంటల లోపు పోలింగ్ కేంద్రాల్లో ఉన్నవారికి ఏ సమయమైన ఓటు హక్కు కల్పించుకొనే సౌకర్యం కల్పిస్తామని ఆయా పోలింగ్ కేంద్రం అధికారులు తెలిపారు. ఎన్నికల పుణ్యమాని కూటమి పార్టీ వైసీపీకి చెందిన నాయకులు తమ పార్టీ విన్నింగ్ అంటే తమ వాడు గెలుస్తాడు అంటూ కోసు పందాలకు తెరతీశారు.

ఓటు హక్కు వినియోగించుకున్న ప్రముఖులు

సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా సిట్టింగ్ ఎమ్మెల్యే,వైసిపి అభ్యర్థి జక్కంపూడి రాజా,జక్కంపూడి గణేష్, జక్కంపూడి విజయలక్ష్మి, జక్కంపూడి రాజశ్రీ, సూర్యారావుపేటలోని పోలింగ్ కేంద్రంలో, అనపర్తి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ యాల్ల శ్రీని వాస్ వడియర్, సూర్యారావుపేట లోని , ఎన్డీఏ అసెంబ్లీ అభ్యర్థి గాదరాడ లోని (108) వద్ద, ,మాజీ ఎమ్మెల్యే, టీడీపీ జాతీయ అధ్యక్షులు చంద్ర బాబు ప్రోగ్రాం సమన్వయ కర్త పెందుర్తి వెంకటేష్, టీడీపీ యువ నాయకులు పెందుర్తి అభిరామ్ కలిసి సీతానగరం లోని ఎంపీపీ స్కూల్ పోలింగ్ కేంద్ర మైన(15)వద్ద తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు

విశాలాంధ్ర - పెరవలి : మండలంలో సోమవారం జరిగిన ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఉదయం నుండి ఓటర్లు బారులుతీరి తమ ఓటుహక్కును వినియోగొంచుకోన్నారు. బియస్పి నిడదవోలు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి గుమ్మాపు చిత్రసేన తీపర్రు గ్రామంలో తన ఓటు హక్కు వినియోగించు కున్నారు. ఓటర్లకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అధి కారులు అన్నిఏర్పాట్లు చేశారు. ఖండవల్లి గ్రామంలో పోలింగ్ ముగిసే సమయానికి ఓటర్లు బారులుతీరారు. ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగొంచుకోవడానికి ఎక్కువ సమయం నించునే పరిస్థితి ఏర్పడింది.

నల్లజర్ల : నవీపేట గ్రామంలో ప్రశాంతమైన వాతావరణంలో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకున్నారు , కొందరు ఓటు వేయడానికి రాలేనటువంటి పరిస్థితుల్లో ఉన్న వారిని వృద్ధాప్యంలో ఉన్న వారిని, అంగవైకల్యం కలిగిన వారిని ఆటోల మీద ద్విచక్ర వాహనాల మీద అలాగే ఎలక్షన్ బూత్ వద్దనే నడిచి వెళ్ళలేనటువంటి వారికి వీల్ చైర్ కూడా అందుబాటులో ఉంచారు . ఇంత మంచిగా ఏర్పాటు చేసినప్రతి ఒక్కరికి ధన్యవాదాలు కృతజ్ఞతలు అని ప్రజలు అభినందించారు. ఈ ఎలక్షన్ కి సహకరించిన సిబ్బంది అందరికీ , అధికారులు గ్రామ పెద్దలు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు

ఏలేశ్వరం : ప్రత్తిపాడు నియోజకవర్గంలోని ఏలేశ్వరం, ప్రత్తిపాడు, రౌతుల పూడి, శంఖ వరం మండలాల్లో చెదురు మదురు సంఘటనలు మినహా ఎన్నికలు ప్రశాంతంగా ముగి శాయి. నియోజకవర్గ వ్యాప్తంగా 79 గ్రామాల్లో 227 పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. షెడ్యూల్ ప్రకారం ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఎన్నికలు ప్రక్రియ కొనసాగగా 6గంటల తర్వాత కూడా లైన్‌లలో ఉన్న ఓటర్‌లను ఓటు వినియోగించు కునేందుకు అధికారులు అవకాశం కల్పించారు. దీంతో పలు పోలింగ్ స్టేషన్లో ఓటర్‌లు క్యూ లైన్‌లలో ఉన్నారు. సాయంత్రం 6 గంటలకు నియోజకవర్గ వ్యాప్తంగా 67.68 శాతం ఓట్లు నమోదు అయినట్లు ఎన్నికల అధికారి శ్రీనివాసరావు తెలిపారు. కొన్ని పోలింగ్ స్టేషన్లో వెలుగు సక్రమంగా లేకపోవడం, ఈవీఎంలలో స్వల్ప మరమ్మత్తులు వచ్చినా ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని ఆయన అన్నారు. పలు పోలింగ్ స్టేషన్లకు ఓటర్లు ఉద యం 6 గంటలకే చేరుకుని తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు క్యూ కట్టారు.

అనపర్తి : నియోజకవర్గంలో ఓటింగ్ ముమ్మరంగా కొన సాగింది. పోలింగ్ బూత్లో ఉద యం నుండి ఓటర్లు క్యూ లైన్ లో నిలబడి తమ ఓటు హక్కు విని యోగించుకున్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు ఎండ తీవ్రత సైతం లెక్కచేయకుండా ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకున్నారు. వ్యాపార రీత్యా అనేక రాష్ట్రాలు ,రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో నివసించే నియోజకవర్గానికి చెందిన ఓటర్లు పెద్ద ఎత్తున తమ సొంత గ్రామాలకు చేరుకోవడం ఓటు హక్కు వినియో గించుకోవడం విశేషం. ఐతే నియోజకవర్గంలో ఉదయం 7 గంటల నుండి 9 వరకు 7.59 శాతం ఓట్లు నమోదు కాగా 11 వరకు 21.52, మధ్యాహ్నం 1 గంట వరకు 32.95, మూడు గంటల వరకు 53.76, సాయింత్రం 5 గంటల వరకు 69.07 పోలింగ్ చివర సమయం 6 గంటల వరకు 75 శాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు.తరువాత కూడా ఓటర్లు పెరిగే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు.

దేవరపల్లి : దేవరపల్లి మండలంలో సోమవారనాడు లోక్సభ అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి ఉదయం 7 గంటల నుండి ఓటర్లు బారులు తీరి తమ ఓటు హక్కును వినియోగిం చుకున్నారు ముఖ్యంగా మహిళలు వృద్ధులు ఓటు వేయటానికి ఉత్సాహంగా పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చారు మండలంలో పల్లంట్ల దేవరపల్లి త్యాజంపూడి యాదవోలు చిన్నాయిగూడెం ఎర్నగూడెం దుద్దుకూరు గౌరీపట్నం గ్రామాలలో పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించడంతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా పోలింగ్ ముగిసింది గోపాలపురం నియోజకవర్గం వైసీపీ అభ్యర్థి రాష్ట్ర హెూం శాఖ మంత్రి తానేటి వనిత దేవరపల్లి మండలం ఎర్న గూడెం మలో ఓటు హక్కును వినియోగించుకున్నారు.

ఉంగ్రాజవరం : సార్వత్రిక ఎన్నికల చివరి పర్వం పోలింగ్, సోమవారం మండలంలో ఉదయం ఏడు గంటలకు ఓటింగ్ ప్రక్రియ మొదలైంది. ఉదయం 5 గంటల 30 నిమి షాలకు అధికారుల నమూనా ఓటింగ్ అనంతరం ఏడు గంటలకు ఓటింగ్ ప్రారంభ మైంది. అనేకచోట్ల 6 గంటల నుండే తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఓటర్లు ఉత్సాహంగా బారులు తీరారు. అయితే కొన్నిచోట్ల ఈవీఎం లు మొరాయించడం తో ఉదయం పూట ఓటింగ్ నెమ్మదిగా సాగింది. ఓ పక్క ఎండ దంచి కొడుతున్నా ప్రభుత్వం షామియానాలు, మంచినీళ్లు ఏర్పాటు చేయడంతో లైన్ లలో ఉండి, తమ హక్కు విని యోగించుకున్నారు. ఓటర్లకు నాయకులు, పోలింగ్ సిబ్బందికి ప్రభుత్వం అల్పాహారం, టీ కాఫీలు, భోజనాలు ఏర్పాటు చేశారు.

సందట్లో సడేమియా ... పెరిగిన ఆటో చార్జీలు

విశాలాంధ్ర - రాజానగరం : సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా రాజమండ్రి డిపో నుండి ఆర్టీసీ బస్సులు ఎన్నికల అధికారులు కోసం తరలించడంతో ఓట్లు వేసేందుకు పక్క గ్రామాలకు తరలి వెళ్ళే ఓటర్లు సోమవారం అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. నియోజక వర్గంలోని సీతానగరం నుండి రాజమహేంద్రవరం వెళ్ళే ప్రయాణీకులు ప్రతిరోజు ఆర్టీసీ బస్సు టికెట్ ధర 30 రూపాయిలు ఉండేది. అయితే సోమవారం ఆర్టీసీ బస్సులు తక్కు వగా వుండడంతో ఆటో డ్రైవర్లు చెప్పిందే వేదం అయ్యింది. సీతానగరం నుండి రాజ మండ్రి వెళ్లేందుకు రూ. 70 నుండి రూ.80 వరకు డిమాండ్ చేసినట్లు ప్రయా ణీకులు ఆరోపించారు. దారిలో ఎక్కడ దిగినా అదే ధర వర్తిస్తుందని చెప్పడం విశేషమని తెలిపారు. ఆర్టీసీ బస్సులు లేకపోవడం, ఆటోలు ధరలు ఒక్కసారిగా పెంచడంపై ఆగ్ర హం వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు డిమాండ్ చేశారు.

అగ్ని ప్రమాదానికిఆహుతైన ఆరుపుట్ల కంద దుంపలు

విశాలాంధ్ర-కూచిపూడి: మొవ్వ మండలం భట్ల పెనుమర్రు ఆయకట్టు పొలాలలోని రెండు నిట్టాళ్ళ పాకలో పోసిన ఆరుపుట్ల కంద దుంపలు అనుమాన పరిస్థితులలోఅగ్ని ప్రమా దా నికి అహుతయ్యాయని కౌలురైతు యార్లగడ్డ వెంకట్రామయ్య కుమారులు కూచిపూడి పోలీ స్‌స్టేషన్లో సోమవారం ఫిర్యాదు చేశారు. వారు అందించిన వివరాలు ప్రకారం అదే గ్రామా నికి చెందిన ప్రవాస భారతీయులు చలసాని కృష్ణ ప్రసాద్‌కు చెందిన పొలాన్ని వారు కౌలుకు చేస్తున్నారు. ఆదివారం అర్ధరాత్రి జరిగిన ప్రమాదంలో రెండు నిట్టాళ్ళ పాటు కందపంట పూర్తిగా అగ్ని ప్రమాదంలో కాలిపోయింది. ఆస్తి నష్టం లక్ష రూపాయలకు పైగా ఉంటుందని అంచనా!. ఈ ప్రమాదానికి కారణాలు తెలియలేదు.

వైసీపీ, టీడీపీ వ్యక్తుల మధ్య ఘర్షణ

విశాలాంధ్ర - అనపర్తి : నియోజకవర్గంలో చెదురుమదురు సంఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతంగా సాగింది.అక్కడక్కడా ఈవిఎమ్ లు మొరాయించడంతో వెంటనే అధికారులు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టారు. కొమరిపాలెం, బలభద్రపురం, గొల్లలమామి డాడ ప్రాంతాల్లో వైసీపీ, కూటమికి చెందిన కార్యకర్తలు మధ్య ఘర్షణ వాతావరణం నెల కొంది. బలబద్రపురంలో వైసిపి, టిడిపి కి చెందిన కొందరు వ్యక్తులు ఒకరిని ఒకరు తోసు కోగా కొందరు వ్యక్తులు కల్పించుకుని ఇరువురిని పంపించేశారు.

రాజోలులో ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు

విశాలాంధ్ర - రాజోలు : రాజోలు నియోజకవర్గంలో సార్వత్రిక ఎన్నికల పోలింగ్ సోమవారం ఉదయం నుంచి ప్రశాంతంగా ముగిసింది. మొత్తం నియోజకవర్గంలో 205 పోలింగ్ కేంద్రాలలో ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. సాయంత్రం 7:00 గంటలకు 72.74 శాతం ఓట్లు పోలింగ్ నమోదు అయిందని ఎన్నికల అధికారి తెలిపారు. 70,245 మంది పురుషులు, 73,723 మంది మహిళలు, ఇతరులు ఒకరు కలిపి మొత్తం 1,43,969 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మలికిపురం మండలం చింతమోరిలో వైసీపీ అమలాపురం పార్లమెంట్ అభ్యర్థి రాపక వరప్రసాదరావు, దిండి గ్రామంలో కూటమి ఉమ్మడి అభ్యర్థి దేవ వరప్రసాద్ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

పోలింగ్ కేంద్రాల వద్ద కనిపించని నిబంధనలు : నియోజకవర్గంలో పలు పోలింగ్ కేంద్రాల వద్ద నిబంధనలు కనిపించడం లేదని సర్వత్రా విమర్శలు వెల్లువెత్తాయి. రాజోలు, సోంపల్లి, కడలి, పొన్న మండ పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు సరిగా లేదం టున్నారు. 100 మీటర్లు అవతల ఉండవలసిన పార్టీల నేతలు, కార్య కర్తలు పోలింగ్ కేంద్రాల్లో క్యూ లైన్ వద్దకు వచ్చి ఓటర్లను ప్రలో భపెడుతున్నారని పలువురు ఆరోపించారు.

బాలశివశంకర్ భగవాన్‌కు ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-అవనిగడ్డ: బాలశివశంకర్ భగవాన్‌కు ప్రత్యేక పూజలు అభిషేకాలు అర్చనలు నిర్వహించి విశేషంగా అలంకరించారు. మండల పరిధిలోని దక్షిణచిరువోలంక మోపిదేవి మండల పరిధిలోని కోసూరువారిపాలెం కృష్ణానదీ ఆయల నడుమ స్వయంగా వెలసిన బాలశింకర భగవాన్‌కి శనివారం క్రోధినామ సంవత్సర ఉత్తరాయణం వసంత ఋతువు వైశాఖమాసం శుక్లపక్షం షష్టి తిధిని పురస్కరించుకొని స్వామివారికి విశేషపూజలు నవవిధ అభిషేకాలు అర్చనలు నిర్వహించారు ఆలయ ఆవరణలో గల నాగేంద్రస్వామి వారి పుట్టలో భక్తులు పాలు పోసి పసుపూ కుంకుమ పూలు పండ్లతో పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు సుబ్బయ్య శాస్త్రి ఆధ్వర్యంలో స్వామివారికి నవవిధ అభిషేకాలు గోత్రనామ పూజలు నిర్వహించగా ఆలయ నిర్వాహకురాలు గుడిసేవ విజయలక్ష్మి భక్తులకు కావల్సిన ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు.

చెదురు, మదురు ఘటనలు, కవ్వింపు చర్యలు తప్ప, పోలింగ్ ప్రశాంతం

విశాలాంధ్ర-పెడన: చెదురు, ముదురు సంఘటనలు, కవ్వింపు చర్యలు తప్ప పోలింగ్ ప్రశాంతంగా సంపూర్ణంగా జరిగింది. ఓటర్లు తెల్లవారుజామునండి పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరి ఉన్నారు. కొన్ని పోలింగ్ కేంద్రాలలో ఈవీఎంలు నిదానం అవ్వటంతో ఓటర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గంటల తరబడి క్యూ లైన్‌లో నిలబడి ఎండ తీవ్రతకు తట్టుకోలేక స్పృహ తప్పి పడిపోయిన సంఘటనలు కూడా ఉన్నాయి. పోలింగ్ సమయం ముగిసే సరికి శాతం పోలింగ్ నమోదయిందని ఎన్నికల అధికారి తెలిపారు. కొన్ని పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ సమయం ముగియగానే గేట్లు తాళాలు వేసిన తర్వాత పోలింగ్ కేంద్రాల లోపల ఓటర్లు క్యూలైన్లో బారులు తీరి ఉన్నారు. ఈవీఎంలు మొరాయించటం, నిదానంగా ఉండటం వల్ల ఓటర్లు తీవ్ర ఇబ్బందులకు గురయ్యామని వాపోయారు. ఎన్నికల అధికారులు మౌలిక వసతులు కల్పించడంలో కూడా పూర్తిగా విఫలమయ్యారని, వృద్ధులకు వీల్ చైర్లు కూడా పోలింగ్ కేంద్రాల వద్ద లేవని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో కొంతమంది యువకులు ప్లాస్టిక్ కుర్చీలలో వృద్ధులను పోలింగ్ కేంద్రాల వద్దకు మోసుకుంటూ వెళ్లి ఓటు వేయించిన సంఘటనలు పట్టణంలో కొన్ని పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. నియోజకవర్గ వైసిపి అభ్యర్థి ఉప్పాల రమేష్ (రాము) టిడిపి జనసేన బిజెపి కూటమిల అభ్యర్థి కాగిత కృష్ణ ప్రసాద్ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పెడన మున్సి పల్ చైర్ పర్సన్ కటకం నాగ కుమారి ప్రసాద్ కుటుంబ సమేతంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బొడ్డు పద్మజాకుమారి వేణుగోపాలరావు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడుయక్కల. శ్యామలయ్య, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు డాక్టర్ సిహెచ్ వి. అప్పారావు కూడా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఉప్పాల హారికా రాము పోలింగ్ కేంద్రాలను సందర్శించారు.

78శాతం ఓటింగ్ నమోదు

విశాలాంధ్ర-అవనిగడ్డ: నియోజకవ ర్గంలో ఓటింగ్ శాతం 78 శాతం నమోదయినట్లు తెలిసింది. సార్వత్రిక ఎన్నికలకు సంబం దించి సోమవారం జరిగిన ఓటింగ్‌లో మండలంలోని పాత ఎడ్లంక గ్రామంలో 157వ పోలింగ్‌బూత్‌లో అత్యధికంగా 96 శాతం ఓటిం గ్ నమోదు అయ్యింది. నియోజక వర్గవ్యాప్తంగా ఉదయం 7గం టలకు ప్రారంభమైనన ఓటింగ్ సర్వే క్రమేణా స్పీడ్ అందుకుంది. అవనిగడ్డ శాసన సభ్యులు సింహాద్రి రమేష్‌బాబు దంపతులు, మచిలీపట్నం పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖర్‌రావు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

ఓటు వేయబోమన్న ఐదు గ్రామాల ప్రజలు

విశాలాంధ్ర - కొయ్యలగూడెం: గిరిజన గ్రామాలకు ప్రత్యేక పంచాయతీలు ఏర్పాటు చేసి ఐటిడిఏ లో కలపాలని కొయ్యల గూడెం మండలం వంక బొత్తగూడెం, మర్రిగూడెం, తంగేళ్లగూడెం, బిల్లిమిల్లి, కిచప్ప గూడెం గ్రామాల ప్రజలు సోమవారం ఓటు వేయడానికి వెళ్లకుండా నిరాకరించారు. మండ లంలో సరిపల్లి గ్రామపంచా యతీ పరిధి మర్రిగూడెం,వంక బొత్తగూడెం గ్రామంలో నివసిస్తున్న గిరిజనుల్లో 358 మంది ఓటర్లు ఉండగా జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో సోమవారం పోలింగ్ నిర్వహిస్తున్న వంక బొత్తప్పగూడెం గ్రామంలో ఓటు వేయడానికి గ్రామస్తులు వెళ్లకుండా నిరాకరించారు. తమ గ్రామాలకు ప్రత్యేక పంచాయతీ ఏర్పాటు చేసి ఐటిడిఏ పరిధిలో చేర్చాలని, గిరిజనులమైన మాకు ప్రత్యేక పంచాయతీ లేకపోవ డం వలన ఉన్నత చదువులను చదివి ఉద్యోగాలు రాక కూలి పనులు చేసుకుని జీవనం కొనసాగించాల్సి వస్తుందని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న కొయ్యలగూడెం తహసీల్దార్ సంఘటనా స్థలానికి చేరుకుని గిరిజనులు అంతా కలిసి అధికారులకు వినతి పత్రం అందజేసి వినియోగించుకోవాలని ఉదయం 9:30 సమయంలో గ్రామానికి చెందిన ఒకరితో ఓటు వేయించి వెనుతిరిగి వెళ్లిపోవడంతో గిరిజనులంతా తహసీల్దారుపై అసహనం వ్యక్తం చేశారు. తహసీల్దార్ చెప్పే సమాధానం తమకు నచ్చలేదని గిరిజనులు తెలపడంతో స్థానిక వీఆర్వో అడపా రాంబాబు గిరిజనులతో మాట్లాడి వారిని ఒప్పించడంతో గిరిజనులు రాసుకున్న వినతి పత్రాన్ని వీఆర్వో రాంబాబుకు అందజేసిన అనంతరం గిరిజనులు 10:30 నిమిషాలకు వారి ఓట్లను వినియోగించుకున్నారు.

సాంప్రదాయ దుస్తులతో ఓటర్లకు ఆహ్వానం

విశాలాంధ్ర-ఏలూరు: తెలుగుదనం ఉట్టిపడేలా సాంప్రదాయ దుస్తులతో అధికారులు జిల్లా ఓటర్ల ను పలకరిస్తున్నారు. ప్రతి ఒక్కరు ఓటు వేయా లని పోలింగ్ కేంద్రాలకు వచ్చిన ఓటర్లకు జిల్లా పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్, జిల్లా బాలల సంరక్షణ అధికారి సూర్య చక్రవేణి బృందం స్వాగతం పలుకుతున్నారు. గో గ్రీన్ అనే నినాదంతో పోలింగ్ కేంద్రంలోని ఓటర్లకు మొక్కల పంపిణీ చేస్తున్నారు.

ఓటు హక్కు వినియోగించుకున్న రాజు దంపతులు

విశాలాంధ్ర - గణప వరం: సార్వత్రిక ఎన్ని కల పురస్కరించుకుని సోమవారం జరిగిన ఎన్నికల్లో భాగంగా ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త, భారతీయ పౌరుడు గణపవరం గ్రామానికి చెందిన రుద్రరాజు వేంకట సూర్యనారాయణ రాజు (ఆర్ వివిఎస్ రాజు) అన్నపూర్ణ దంపతులు వారి ఓటు వేసి ఓటు హక్కును వినియోగించుకున్నారు.

ప్రశాంతంగా ముగిసిన సార్వత్రిక ఎన్నికలు

విశాలాంధ్ర-పాలకోడేరు : రాష్ట్రవ్యాప్తంగా ఎంతో ఉత్కంఠ భరితంగా ఎదురు చూసిన సార్వత్రిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో సోమవారం జరిగాయి. ఉండి నియోజకవర్గంలోని ప్రధాన భాగమైన పాలకోడేరు మండ లంలో ఎలాంటి అవాంఛ నీయమైన సంఘటనలు జరుగకుండా ముందస్తుగా ఎస్సై నాలం శ్రీనివాస రావు ఆధ్వర్యంలో ఎన్నికల కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహించారు. ఉదయం ఏడు గంటలకు ప్రారంభమైన ఎన్నికలకు ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి బారులు తీశారు. ఉదయం 10 దాటిన తర్వాత ఎండ తీవ్రత ఎక్కువ ఉండటంతో వృద్ధులు అసహనానికి గురయ్యారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రతి పోలింగ్ కేంద్ర వద్ద ప్రథమ చికిత్స శిబిరాలు ఏర్పాటు చేశారు. నడవలేని వృద్ధుల కోసం వీల్ చైర్లు ఏర్పాటు చేశారు. ప్రధాన పార్టీ అభ్యర్థులు ఓటర్లను ప్రసన్నం చేసుకోవడానికి పోలింగ్ కేంద్రాలకు సమీపంలో బిర్యానీలు పంచి పెట్టారు. సాయంత్రం ఐదు గంటల వరకు మండలంలో 68% పోలింగ్ నమోదైంది.

మందకొండిగా ప్రారంభమై.. పుంజుకున్న ఓటింగ్

విశాలాంధ్ర -ముదినేపల్లి : ముదినేపల్లిలో మందకొండిగా సాగిన ఓటింగ్ మధ్యాహ్నం నుండి వేగంగా సాగింది. ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు. మండలంలో మొత్తం 49,373 మంది ఓటర్లు ఉన్నారు. పోలింగ్ ప్రారంభమైన తరువాత ఉదయం 11:30 గంటలకు 13 శాతం పలుచోట్ల ఓట్లు పోలయ్యాయి. ఈ క్రమంలో సాయంత్రం నాలుగు గంటలకు 71 శాతం ఓట్లు పోలయ్యాయి. వేసవి ఎండ తీవ్రం కావడంతో మధ్యాహ్నం కొంత సమయం ఓటర్లు తక్కువగా వచ్చారు. రెండు గంటల అనంతరం ఓటింగ్ పుంజుకుంది. పోలింగ్ కేంద్రాలలో ఈవీఎంలు ఏర్పాటు చేసిన స్థలంలో లైటింగ్ సరిగా లేకపోవడంతో వృద్ధులు, పలువురు ఓటర్లు గుర్తులు కానరాక ఇబ్బంది పడ్డారు. ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుం డా పోలింగ్ ప్రశాంతంగా జరగడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

అధికారుల అలసత్వంతో ఓటర్ల ఇబ్బందులు

విశాలాంధ్ర-నరసాపురం : ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలోని బూత్ నం.24 ఈవీఎం పనిచేస్తున్నా.. అధికారులు అలసత్వంతో గంటలకు పైగా ఓటర్లు ఎండలో నిలబడి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇక్కడ షుగర్, బీపీ వ్యాధులు ఉన్న ఓటర్ల అవస్థలు వర్ణనాతీతం. సెక్టర్ అధికారి తమను పట్టించుకోవడంలేదని వాపోతున్నారు. మండలంలోని పలు ప్రాంతాల్లో ఇదే పరిస్థితి నెలకొందని సమాచారం.

భీమడోలు మండలంలో చెదురుమదురు ఘటనలు

విశాలాంధ్ర -భీమడోలు : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో సోమవారం జరిగిన పోలింగ్ మండలంలో అక్కడక్కడ చెదురుమదురు సంఘటల మినహా ప్రశాంతంగా ముగిసింది . వేసవి కాలం కావడంతో ఓటర్లు ఉదయం ఏడు గంటలనుండే పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. ఎనిమిది గంటలకల్లా ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద బారులు తీరారు. ఎండ తీవ్రత ఎక్కువగా వున్నప్పటికి ఓటర్లు ఏమాత్రం లెక్క చేయకుండా , తమ ఓటు హక్కు వినియోగించు కునేందుకు ఉత్సాహం చూపించారు . భీమడోలు 89 పోలింగ్ కేంద్రం లో ఈవీఎం మొరాయించడం తో అక్కడ ఈవీఎం ని మార్చవలసి వచ్చింది . కొన్ని కేంద్రాల్లో మొరాయించి నప్పటికీ పోలింగ్ కి అంతరాయం కలగకుండా ముగిసింది. ఎమ్మెల్యే సోదరుడి కారు అద్దాలు ధ్వంసం పోలింగ్ సరళిని పరిశీలించేందుకు సోమవారం దుద్దేపూడి గ్రామం వెళ్లిన ఎమ్మెల్యే వాసుబాబు సోదరుడు కార్తీక్ , స్థానికులకు మధ్య వాగ్వివాదం చేటుచేసుకుంది. టీడీపీ కార్యకర్తలకి, వైసీపీ కార్యకర్తలకు మధ్య ఘర్షణ కారణంగా కార్తీక్ కారు అద్దాలని ధ్వంసం చేసారు . ఈ సంఘటనలో రాజీ ప్రయత్నాలు జరుగుతున్నట్లు తెలిసింది.

పోలీసుల అప్రమత్తం

విశాలాంధ్ర-లింగపాలెం: లింగపాలెం మండలంలో ఉద్రిక్తత పరిస్థితులను అదుపు చేయడంలో పోలీసులు కీలకంగా వ్యవహరించారు. పోలింగ్ సందర్భంగా మండలంలో పలు గ్రామాలలో వివా దాలు చోటు చేసుకున్నాయి. వేములపల్లి, ముడిచెర్ల, మఠంగూడెం, ధర్మాజీగూడెంలో పార్టీల మధ్య వివాదాలు చోటుచేసుకుని కొట్లాటలు జరిగాయి. ఈ సమయంలో పోలీసులు స్పందించి పరిస్థితిని వెంటనే అదుపులోకి తెచ్చారు. పలుచోట్ల స్వల్పంగా లాఠీచార్జి జరిగింది. జంగారెడ్డిగూడెం డీఎస్పీ యు. రవిచంద్ర ఆధ్వర్యంలో ధర్మాజీగూడెం ఎస్ఐ చెన్నారావు స్థానిక పోలీసులు,సాయుధ బలగాలు ఎక్కడికక్కడ స్పందించి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. సమస్యలు నెలకొన్న గ్రామాలలో పోలీసుల కవాతు నిర్వహించారు.

మొరాయించిన ఈవీఎంలు: మండలంలో కొత్తపల్లి, కళ్యాణంపాడు, సింగగూడెం, ఆశన్న గూడెంలో ఈవీఎంలు పనిచేయకపోవడంతో వాటి స్థానంలో కొత్త వాటిని ఏర్పాటు చేశారు. ఈవీఎంలు మొరాయించడం వల్ల పోలింగ్ ఆలస్యమైంది.

ఉంగుటూరు నియోజకవర్గంలో బారులు తీసిన ఓటర్లు

విశాలాంధ్ర- ఉంగుటూరు : ఉంగుటూరు నియోజవర్గంలో సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో స్వల్ప సంఘటన మినహా ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఉంగుటూరు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎస్ ఎస్ కే ఖాజావలి ఎన్నికలపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేశారు. ఓటు వేయడానికి ఉదయమే పోలింగ్ కేంద్రాలకు వచ్చి బారులు తీశారు.అక్కుపల్లి గోకవరం, కాగుపాడు గ్రామాల్లో తప్ప మిగిలిన గ్రామాల్లో ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ప్రారంభం లో ఓటింగ్ ప్రక్రియ మందకొడిగా జరిగింది. ఏలూరు పార్లమెంటు వైఎస్ఆర్సిపి ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్ కుమార్ నారాయణపురం గ్రామంలో పోలింగ్ సరళిని పరిశీలించారు. వైఎస్ఆర్సిపి సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పుప్పాల శ్రీనివాసరావు, కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి పత్సమట్ల ధర్మరాజు ఓటింగ్ సరళిని పరిశీలించారు.

పోడూరు మండలంలో పోలింగ్ ప్రశాంతం

విశాలాంధ్ర- పోడూరు: సోమవారం జరిగిన పార్లమెంట్, అసెంబ్లీ ఎన్ని కలు పోడూరు మండలంలోని 16 గ్రామాలలో ప్రశాంతంగా జరిగాయి. మండలంలో ఎనిమిది గ్రామాలు పాలకొల్లు నియోజకవర్గ పరిధిలో ఉండగా మరొక ఎనిమిది గ్రామాలు ఆచంట నియోజకవర్గ పరిధిలో ఉన్నాయి. ఆయా గ్రామాలలో పోలింగ్ బూత్‌ల వద్ద అన్ని ఏర్పాట్లు చేసి ఉదయం ఏడు గంటలకు పోలింగ్ ప్రారంభించారు. పోలింగ్ ప్రారంభ సమయానికే ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. 9 గంటల సమయానికి ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద మహిళా ఓటర్లు బారులు తీరి లైన్ లో నిలుచున్నారు. క్యూ లైన్ లో ఉన్న ఓటర్లు తమ ఓటు వెయ్యడానికి గంట నుంచి రెండు గంటలు క్యూ లైన్ లో నిలబడి వచ్చినా ఏమాత్రం విసుగు చెందకుండా తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఆచంట నియోజక వర్గం ఉమ్మడి అభ్యర్థి పితాని సత్యనారాయణ కవిటం, పోడూరు తదితర గ్రామాలలో పోలింగ్ తీరుని పరిశీలించారు. ఆచంట వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి చెరుకువాడ శ్రీరం గనాథరాజు మండలంలోని తూర్పు పాలెం తదితర గ్రామాలలోని పోలింగ్ కేంద్రా లను సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు. మొబైల్ పోలీసు టీమ్ మండలం లోని అన్ని గ్రామాలను సందర్శించి పోలీస్ బందోబస్తును పర్యవేక్షించారు.

సామాన్యుడిలా న్యాయమూర్తి

విశాలాంధ్ర-వీరులపాడు: మండల పరిధిలోని ఒక న్యాయమూర్తి తన స్వగ్రామమైన జుజ్జూరు గ్రామ ంలో ఓటు వేయటానికి ఒక సామాన్యుడిలా క్యూ లైన్‌లో రెండు గంటలు నిలబడి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉన్నత పదవిలో ఉన్నప్పటికీ అందరితో సమానంగా క్యూ లైన్‌లో వెళ్లటం గ్రామ స్థులు ఆనందం వ్యక్తం చేసారు. ఎంత ఎది గినా మూలాలు మరవలేదని పలువురు కొనియాడారు.

భావి తరాలకోసం ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-విజయవాడ(చిట్టినగర్): పశ్చిమ నియోజకవర్గ తెలుగు మహిళా నాయకులు సుభాసి సరిత ఆధ్వర్యంలో భావితరాల కోసం ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు విజయం సాధించాలని కోరుతూ కనకదుర్గమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సరిత మాట్లాడుతూ భావితరాల భవిష్యత్తు రాష్ట్ర అభివృద్ధికై ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు, ఎంపీగా కేశినేని చిన్ని, ఎంఎల్‌ఏగా వైఎస్ సత్యనారాయణ చౌదరి విజయం సాధించాలని కోరుతూ కనకదుర్గమ్మ ఆలయ మార్గంలో 101 కొబ్బరికాయలు కొట్టి, ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించామని పేర్కొన్నారు. తీవ్ర ఎండని సైతం లెక్కచేయకుండా ఓటుకై కదంతొక్కిన మహిళామణు లకు అభినందనలు తెలిపారు. తెలుగు మహిళా నాయకులు షేక్ నసీమా, లంకా బుజ్జి, షకీలా వరలక్ష్మి, అపర్ణ, పార్వతి, మరియమ్మ, మల్లీ తదితరులున్నారు.